క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


సైదులు, ఎస్‌ఐ

గుండాల: గుండాల ఎస్‌ఐగా జి.సైదులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా వివరించి పరిష్కరించుకోవాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలన్నారు.

ఎస్‌ఐ ఉపేందర్‌కు సన్మానం

రాజాపేట : రాజాపేట ఎస్‌ఐగా విధుల్లో చేరిన ఉపేందర్ యాదవ్‌ను బుధవారం మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గౌర బక్కులు, రేగు సిద్దులు, నక్కీర్త కనకరాజు, పోసుకొండ రాములు, సిద్దేశ్వర్, జూకంటి జానకీరాములు, మోటె బాలమల్లేష్, మాయకోటి రాజు, ఎమ్మ శ్రీను, బాలరాజు, బర్మ రామచంద్రం, జూకంటి ఐలయ్య, జెన్న గణేష్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 14, 15 తేదీల్లో భువనగిరిలోని వెన్నెల కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కార మార్గాలతో పాటు భవిష్యత్ ఉద్యమాల రూపకల్పనపై తరగతుల్లో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఆఫ్రీన్, సిందూ, భాను, శ్రీధ, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠాపన


సరస్వతీదేవి విగ్రహానికి పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు, సీసీబ్యాంక్ మేనేజర్

రామన్నపేట : మండలంలోని ఇస్కిళ్ల గ్రామంలోని గుండా సత్తయ్య మెమోరియల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. సీసీబ్యాంక్ మేనేజర్ ఉప్పల రవీందర్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బుధవారం ప్రెస్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెరుకు శ్రీనువాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా యాస గోవర్దన్‌రెడ్డి, కార్యదర్శులుగా ఎలగందుల మహేష్, మస్కు నరేందర్, చామకూర శివ, సలహాదారులుగా ఎలిమినేటి నరసింహ, కోశాధికారిగా నాగం యాదిరెడ్డి ఎన్నికయ్యారు.

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మండల కమిటీ..


మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నోముల నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చామకూర శివకుమార్, ఉపాధ్యక్షుడుగా ఎలిమినేటి నరసింహ, గౌరవ అధ్యక్షుడిగా నాగం యాదిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా మస్కు నరేందర్, ఎలగందుల మహేష్, కోశాధికారిగా పొన్నగాని జహంగీర్, కార్యవర్గ సభ్యులుగా చెరుకు శ్రీనువాస్ గౌడ్, యాస గోవర్దన్‌రెడ్డి ఎన్నికయ్యారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఆత్మకూరు(ఎం): మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ఎండీ అబ్బాస్ తల్లి ఇటీవల మృతి చెందింది. ఈ మేరకు బుధవారం మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన దయ్యాల కాలయ్యను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ రాములు గౌడ్ పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘన స్వాగతం

చౌటుప్పల్ : మెదక్ ఎంపీగా రఘునందన్‌రావు విజయం సాధించినందుకు ఆయన అనుచరులు పటాన్‌చెరువు నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలోని కనకదుర్గాదేవి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్ర బుధవారం పట్టణ కేంద్రానికి చేరుకుంది. పాదయాత్ర బృందానికి స్థానిక బీజేపీ నాయకులు మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ బందారపు లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, మండల, మున్సిపల్ అధ్యక్షులు చినుకని మల్లేష్, కంచర్ల గోవర్దన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జంగయ్య, బత్తుల జంగయ్య, భిక్షమాచారి, ధనుంజయ, సత్తయ్య, పాండు, రవి, సురేష్, పర్నె శ్రీనివాస్‌రెడి పాల్గొన్నారు.


పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

మురుగంతా చెరువులోకే..

- పెద్ద చెరువులో కలుస్తున్న సమీప కాలనీల్లోని మురుగు నీరు
- చెరువునీరు రంగుమారి దుర్వాసన వెదజల్లుతున్న వైనం
- భూగర్భ జలాలపై కూడా ప్రభావం
- ఆందోళనలో ప్రజలు
- పట్టించుకోని అధికారులు


చెరువులోకి వెళ్తున్న మురుగునీరు


బీబీనగర్ పెద్ద చెరువు

బీబీనగర్: ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడిన బీబీనగర్ పెద్ద చెరువు..ఇప్పుడు మురుగు నీటితో కలుషితమై దుర్గంధాన్ని వెదజల్లుతుంది. వర్షాధార నీటితో నిండే ఈ చెరువులోకి సమీప కాలనీల నుంచి మురుగు నీరు.. రంగాపురం, ఎయిమ్స్ వైద్య కళాశాల నుంచి వ్యర్థాలు వచ్చి చెరువులో కలుస్తుండడంతో మురుగుకుంటలా మారుతోంది. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా చెరువు నీరు కలుషితమై కంపు కొడుతోంది. చెరువును సుందరీకరిస్తామని నేతల హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

డ్రెయినేజీ నీరు చేరుతుండడంతో..

పట్టణంలోని జాతీయ రహదారికి ఓ వైపు సుమారు 70ఎకరాల విస్తీర్ణంలో పెద్ద చెరువు ఉండగా మరో వైపు నివాస గృహాలు ఉన్నాయి. సుమారు 1000కి పైగా నివాసా గృహాలకు సంబంధించిన మురుగు నీరంతా చెరువులోకి వచ్చి చేరుతుంది. అదేవిధంగా చెరువుకు సమీపంలో ఎగువ భాగంలో ఉన్న రంగాపురం, ఎయిమ్స్ వైద్య కళాశాల నుంచి వ్యర్థ జలాలను చెరువులోకి వదులుతుండడంతో నీరంతా రంగుమారి దుర్వాసన వస్తోంది. చెరువు నీరంతా కలుషితమవుతుండడంతో చెరువులోని చేపలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. రహదారి పక్కనే చెరువు ఉండడంతో రాత్రి సమయాల్లో వాహనాల్లో జంతు కళేబరాలను తీసుకొచ్చి చెరువులో పడేసి వెళ్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. చెరువుల్లోకి కలుషిత నీటిని ఇలాగే వదిలితే భూగర్భజలాలు కూడా కలుషితం అవుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చెరువుల్లో మురుగు నీరు, కలుషిత జలాలు కలవకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువు నీరు కలుషితం కాకుండా చర్య తీసుకోవాలని కోరుతూ పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు.

కలుషితం కాకుండా చూడాలి



బీబీనగర్ పెద్దచెరువులోకి మురుగు నీరు, వ్యర్థ జలాలు వచ్చి చేరుతుండడంతో చెరువు నీరంతా కలుషితమైపోతుంది. ఎయిమ్స్ సంబంధించిన డ్రెయినేజీ అంతా చెరువులోకే వదులుతున్నారు. దీనిపై పలుమార్లు స్థానిక అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి మురుగు నీటిని మళ్లించేలా చర్యలు తీసుకుని చెరువు నీరు కలుషితం కాకుండా చూడాలని కోరుతున్నాం.

–పిట్టల అశోక్, బీబీనగర్

ఇప్పటికైనా అధికారులు చెరువు నీరు కలుషితం కాకుండా పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

ఎకరానికి రూ.80లక్షల నష్టపరిహారం చెల్లించాలి


ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న భూ నిర్వాసితులు

భూదాన్‌పోచంపల్లి : ఎకరానికి రూ.80లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఎన్‌హెచ్ 930పీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి గ్రామాల భూ నిర్వాసితులతో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయరహదారి నిర్మాణం కోసం ధర్మారెడ్డిపల్లిలో 16.14 ఎకరాల భూమి, వంకమామిడిలో 20.20 ఎకరాల భూమిని 55 మంది రైతుల నుంచి సేకరిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వం ఎకరానికి రూ. 24.50లక్షలు చెల్లిస్తుందని తెలిపారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉన్న, లేదా పరిహారం ఎక్కువ కావాలన్నా కలెక్టర్‌కు విన్నవించుకోవచ్చునని తెలిపారు. రైతుల అభ్యంతరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. దీంతో పలువురు రైతులు స్పందిస్తూ తాము వ్యవసాయంపైన ఆధారపడ్డామని, సాగుభూములను కోల్పోతున్నామన్నారు. ఎకరా విలువ రూ. 80లక్షలు పలుకుతుందన్నారు. జాతీయ రహదారికి భూమి ఇవ్వడంతో తాము జీవనోపాధి కోల్పోతున్నామని ఎకరం, రెండెకరాలున్న సన్నకారు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ తాము కోర్టుకు సైతం పోతామని తేల్చి చెప్పారు. మాజీ సర్పంచ్ సామ రవీందర్‌రెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సుర్వి కాటంరాజు ఆధ్వర్యంలో భూ నిర్వాసితులకు ఎకరానికి రూ.80లక్షలు పరిహారం ఇవ్వాలని కోరుతూ వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 55 మంది రైతులు సంతకాలు చేసిన వినతిపత్రాన్ని ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే వెంకటయ్య, సీనియర్ అసిస్టెంట్ సురేందర్ శర్మ, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, మండల సర్వేయర్ సాయికుమార్ వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి గ్రామాల భూ నిర్వాసితులు, పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

శానిటేషన్ సామగ్రి అందజేత

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం శానిటేషన్ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, మేనేజర్ రాజశేఖర్, ఇంజనీర్ బొడిగె వెంకటేష్‌గౌడ్, మల్లం శంకు, గుంతకండ్ల గోవర్దన్‌రెడ్డి, అనంతుల సురేష్, చెరుకు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

భువనగిరిటౌన్ : రైతులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రైతు సత్యాగ్రహ దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. వానాకాలం సీజన్ సాగు పనులు ప్రారంభమైన రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వలేదన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ కాలయాపన చేయకుండా వెంటనే రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, వేముల అశోక్, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, రత్నపురం బలరాం పాల్గొన్నారు.

కుటుంబ జీవన విధానాన్ని తెలుసుకోవాలి


జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్న మహిళలు

చౌటుప్పల్ : నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ కుటుంబ జీవన విధానాన్ని తెలుసుకోవాలని యోగా గురూజీ పాలకూర్ల పాండు, మాతా సరోజినీదేవి అన్నారు. సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని విద్యానగర్‌కాలనీలో బుధవారం భగవద్గీత పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో భగవద్గీత ఉండాలన్నారు. పిల్లలకు భగవద్గీత ప్రాముఖ్యతను వివరించి చదవడం నేర్పించాలని సూచించారు. పఠనంతో చెడు మార్గాలను అనుసరించకుండా మంచి జీవన విధానం వైపు పయనిస్తారని తెలిపారు. సమాజంలో ధర్మం, న్యాయం పట్ల ఆచరణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగాసాధకులు ముటుకుల్లోజు నీరజ, ధనలక్ష్మి, పోలోజు శ్రీలత, సూరోజు శోభారాణి, వీసం నిర్మల, బొబ్బిళ్ల సంధ్య, పద్మావతి, మాధవి, కల్పన, చింతల రసజ్ఞ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది


మోత్కూరు : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, రెడ్‌క్రాస్ సభ్యులు

మోత్కూరు : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీ, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు కె.స్వప్న, డి.శ్రీనివాసులు, ఆంజనేయులు, ఎం.కృష్ణయ్యలను ఇండియన్ రెడ్‌క్రాస్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు టి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ డైరెక్టర్లు చేతరాశి అంజయ్య, జి.సుబ్రహ్మణ్యశర్మ, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, రిటైర్డ్ సీడీపీఓ బి.యాదమ్మ, బానాల సాయిప్రకాష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

భువనగిరి రూరల్ : మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి పదోన్నతి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను బుధవారం ప్రధానోపాధ్యాయులు రచ్చ మల్లికార్జున్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు, హైస్కూల్ చైర్మన్ ఉడుత కవిత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బోడ విద్యాసాగర్, ఉపాధ్యాయులు యాకుబ్ చారి, బిట్ల అరుణ గాఫర్, లింగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, షాహిన్ బేగం, నిర్మల, ఉడుత మహేందర్ పాల్గొన్నారు.

సబ్ స్టేషన్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి


ఏడీఈకి వినతిపత్రం అందజేస్తున్న 1104యూనియన్ నాయకులు

గుండాల : మోత్కూరు సబ్ డివిజన్ పరిధిలోని సబ్ స్టేషన్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 1104యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన గుండాల సెక్షన్ సమావేశంలో ఏడీఈ బాలునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. 33కేవీ ఆన్‌ఆఫ్ స్విచ్‌లు 11కేవీ ఏబీ స్విచ్‌లు, బ్రేకర్లు పనిచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మోత్కూరు సబ్ డివిజన్ లీడర్ గొడిశాల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా కార్యదర్శి ఎస్.అమర్‌నాథ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.వెంకటేషం, జిల్లా అదనపు కార్యదర్శి తిరుమలయ్య, భువనగిరి డివిజన్ అధ్యక్షులు మీర్జా షకీల్ బేగ్, భువనగిరి డివిజన్ కార్యదర్శి రమేష్‌రెడ్డి, డివిజన్ కార్య నిర్వాహక అధ్యక్షులు జి.సత్యనారాయణ, కార్యదర్శి బాబు గౌడ్, ముత్యం గోపయ్య పాల్గొన్నారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి


వినతిపత్రం ఇస్తున్న నూనెగూడెం గ్రామస్తులు

గుండాల : గుండాల, నూనెగూడెం గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ నూనెగూడెం గ్రామస్తులు బుధవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండాల నుంచి నూనెగూడెం మీదుగా కడవెండి సీతారాంపురం వరకు బీటీ రోడ్డు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేటి కృష్ణారెడ్డి, అండెం వెంకట్‌రెడ్డి, మద్దెపురం పరశురాములు, కనకారెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటకు చెందిన బూరుగు పెద్ద రంగయ్య ఇటీవల ఇంటి పైనుంచి పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం హైదరాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ. 70వేల ఆర్థికసాయాన్ని బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు.

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన బూపతి బాలాంజలి విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. బుధవారం జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 5వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రవీణ్, నవీన్, భూపతి మహేందర్ పాల్గొన్నారు.

డీఈఓకు ఫిర్యాదు

రాజాపేట : చదువును వ్యాపారం చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలని కోరుతూ బుధవారం బుధవారం కన్స్యూమర్స్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొడ్డుల నాగేష్‌కుమార్ బుధవారం డీఈఓ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా


భూదాన్‌పోచంపల్లి : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు


ఆలేరురూరల్ : తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు


ఆత్మకూరు(ఎం) : తహసీల్దార్ జాలకుమారికి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు


తుర్కపల్లిలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. బుధవారం కార్మికుల డిమాండ్స్ డేను పురస్కరించుకొని సీఐటీయూ ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లకు కార్మిక చట్టాలను అమలుపర్చాలన్నారు. కనీస వేతనాన్ని రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశలకు పరీక్షా విధానాన్ని రద్దు చేయాలన్నారు. పంచాయతీల్లో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సునంద, వసంత, జంగమ్మ, పారిజాత, బాలమణి, ఉమ, పద్మ, ప్రమీల, సరిత, పుష్ప, సునిత, అరుణ, శారద, జయమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు అందజేయాలి

ఆత్మకూరు(ఎం): పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను అందచేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీఐటీయూ పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ జాలకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కూరెల్ల కిష్టయ్య, కార్మికులు రాగటి శ్రీను, సూదగాని రమేష్, బెజ్జంకి నరసింహ, నరసింహా చారి, కవిత, పద్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్ : అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం పలువురు అంగన్‌వాడీ టీచర్లు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మి, రేణుక, అన్నపూర్ణ, విజయ, బాలమణి, మంజుల, రేణుక, అనూష, సరిత, పద్మ, శారద పాల్గొన్నారు.

బీబీనగర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్కీంలను ప్రైవేటీకరణ చేయొద్దని సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ధనమ్మ, శోభారాణి, సునిత, బాలయ్య, పద్మ, అరుణ, రాజ్యలక్ష్మి, రేణుక, విశాల,అనుషా తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి

అడ్డగూడూరు : అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకుడు బుర్ర అనిల్, రాయిలా రాజ్ కుమార్, సోమా నాగేశ్వరి, మండల ఉపాధ్యక్షురాలు నిరీక్షణ, లక్ష్మి, మల్లమ్మ, ఉమా, దేవి, సత్తమ్మ, లక్ష్మమ్మ, సంధ్య, స్వరూప కవిత పాల్గొన్నారు.

నూతన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

బొమ్మలరామారం(తుర్కపల్లి) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ అన్నారు. కార్మికుల డిమాండ్ డే సందర్భంగా బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ దేశ్యానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో లింగయ్య, జ్యోతి, శ్యామల, సునీత, భాగ్య, జ్ఞానమ్మ, కల్పన, పద్మ, శాంతి,లావణ్య, శారధ, స్వప్న, వరలక్ష్మి,కనకలక్ష్మి, విజయ, అండాలు, పోచమ్మ పాల్గొన్నారు.

వలిగొండ : నూతన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ తుర్కపెల్లి సురేందర్ అన్నారు. బుధవారం కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా సీఐటీయూ మండలకమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీరప్ప, పావురాల. శ్రీను, నర్సిరెడ్డి, జంగయ్య,వాకిటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : అంగన్‌వాడీ సబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూర్గు స్వప్న అన్నారు. బుధవారం ఆల్‌ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ దామోదర్‌కు అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు భాగ్యలక్ష్మి, భారతి, చంద్రకళ, మాధవి, రజిత, దేవిక, మహాలక్ష్మి, సుజాత, వసంత, కృష్ణలీల, శాంత, శోభారాణి, పద్మ ఆయాలు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాపాడాలి

రామన్నపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాపాడాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు గొరిగె సోములు కోరారు. బుధవారం డిమాండ్స్ డేను పురస్కరించుకుని సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగటి ఉపేందర్, బందెల భిక్షం, మంజుల బద్రున్నిసా, సమత, వంగాల మారయ్య, గాదె నరేందర్, స్వరూప, సుజాత, జ్యోతి, సాలయ్య, నర్సింహ, వసంత పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలి

బొమ్మలరామారం : పంచాయతీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలను చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సిద్దెంకి యాదగిరి, ఉపాధ్యక్షుడు కొండమడుగు బాలయ్య, కోశాధికారి సాయిలు, లక్ష్మీకాంత్, శ్రీపతి బాల్ రాజ్, మల్లేష్, అండమ్మ పద్మ, నర్సమ్మ జహంగీర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వలిగొండ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు



రామన్నపేట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు



బీబీనగర్ : వినతిపత్రం అందజేస్తున్న స్కీం వర్కర్లు, నాయకులు

పాఠశాల అభివృద్ధికి సహకరించాలని వినతి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ కేసరి యూత్ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య బుధవారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. శిథిలమైన భవనాలను తొలగించి, నూతన గదులను నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. అదేవిధంగా గ్రామంలో బస్సులు బైపాస్ నుంచే వెళ్తుడడంతో ఇబ్బందులు పడుతున్నామని బస్సులు ఆపేవిధంగా చర్య తీసుకోవాలని .. మోటకొండూర్ జంక్షన్ వద్ద స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పలువురు కేసరి యూత్ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని..

తమకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తమకు ఇప్పించాలని వంగపల్లి గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో హబీబ్, పోశ పలువురు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

గుండాల : మండలంలోని గంగాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యాకుపాష భేగం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య, భాష అభివృద్ధి, సృజనాత్మకతపై ఆట, పాటలతో బోధిస్తున్న తీరు పరిశీలించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ యాదలక్ష్మి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

మోత్కూరు : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నిసార్లు మెగా డీఎస్సీ వేసిందో చెప్పాలన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పిన బుద్ధి మారడం లేదన్నారు. గాదరి కిశోర్ కుమార్ వెంటనే సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు.

టీడీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

చౌటుప్పల్ : టీడీపీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడుగు లక్ష్మయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా నియామకమైన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం ఈ నెల 13న నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం, యాట వెంకటేశం, నల్ల పర్వతాలు, రఘుపతి, సుంకరి జంగయ్య, గోవిందచారి, కృష్ణతేజ పాల్గొన్నారు.

కల్యాణ కట్టలో స్థానిక నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించాలి

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కల్యాణ కట్టలో యాదగిరిగుట్ట పట్టణంలోని నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించాలని నాయీ బ్రాహ్మణుల సంఘం జిల్లా నాయకుడు జంపాల నవీన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోలేదన్నారు. కల్యాణ కట్టలో స్థానిక నాయీ బ్రహ్మణులకు చోటు కల్పించి న్యాయం చేయాలన్నారు.